అంబేద్కర్ విగ్రహం ధ్వంసంచేసిన దోషులను శిక్షించాలి

బీఎస్పీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గాలి

విశాలాంధ్ర-వేపాడ/లక్కవరపుకోట: లక్కవరపు కోట మండలంలోని కొట్యాడ గ్రామంలో దళితులు ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దోషులను తక్షణమే పట్టుకుని శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ శృంగవరపుకోట నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గాలి చైతన్య కుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మండలం లోని కొట్యాడ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ విగ్రహన్ని గ్రామానికి చెందిన కొంతమంది అధికార పార్టీ నేతల ప్రోత్సాహంతోనే నేల కూల్చారన్నారు. ఇంత జరుగుతున్నా అటు పోలీసులు ఇటు రెవెన్యూ అధికారులు నిమ్మకి నీరెత్తినట్టు వ్యవహరించడం విచారకరమన్నారు. ఈ దురాఘ తానికి కారణం పోలీస్,రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య ధోరణేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు, రెవెన్యూ అధికారుల అండదండలే విగ్రహ ధ్వంసానికి కారణమని ఆయన అన్నారు. అధి కార పార్టీ నాయకుల అండతో వేలాదిమంది పీడిత వర్గాల ఆరాధ్య దైవం అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చి వేయడంతో ప్రభుత్వం దళితులకు ఇస్తున్న రక్షణ ఏంటో తెలుస్తోందన్నారు. అదే విధంగా దోషులను తక్షణమే అరెస్టు చేసి క్రిమినల్ కేసులు పెట్టాలని, భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండే విధంగా చర్యలు ఉండాలని, పోలీసు, రెవిన్యూ సిబ్బంది దళితులను భయబ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదని తక్షణమే కొట్యాడ గ్రామ దళితులకు రక్షణ కల్పిస్తూ,ధ్వంసం చేసిన స్థలం లోనే అంబేద్కర్ విగ్రహం పెట్టాలని వివిద సంఘ నాయకులు డిమాండ్ చేశారు.దోషులను పట్టుకో వడంలో జాప్యం జరిగిన,ధ్వంసం చేసిన స్థలం లోనే అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించక పోయినా ఈ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో వివిద సంఘాల ప్రతినిధులు పెద్దా సూరిదేముడు,గోకా రమేష్,బహుజన ఫ్రంట్ అధ్యక్షులు గిరడి. వెంకటర్రావు, బహుజన నాయకులు ఎ.ఉదయ్ భాస్కర్, దప్పురాజు, నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గోన్నారు.

జూలై 4న జరిగే కామ్రేడ్ గంటి ప్రసాదం పదవ వర్ధంతి సభను జయప్రదం చేయాలి : కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-బొబ్బిలి : జులై 4న బొబ్బిలి పట్టణం కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో కామ్రేడ్ గంటి ప్రసాదం పదో వర్ధంతి వేడుకలు సభ నిర్వహిస్తున్నట్లు గంటి స్మారక కమిటీ సభ్యులు దాసరి వెంకటరమణ , నల్లి తవిటి నాయుడు, తమటాల అప్పలనాయుడు, రాయితీ సత్యం, తూముల సింహాచలం, కామి నాయుడు ల ఆధ్వర్యంలో శనివారం గంటి స్మారక భవనంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2013 జూలై 4న నెల్లూరులో కామ్రేడ్ గంటి ప్రసాదం ను ప్రభుత్వ కిరాయి ముఠా చేతిలో హత్య కు గురయ్యారని ఈ ఏడాదికి ఆయన అమరుడై పది సంవత్సరాలు అవుతుందని అందువల్ల జులై 4న ఆయన వర్ధంతి సభ తోపాటు ఈ పదేళ్లలో విప్లవ ఉద్యమంలో వివిధ ప్రజాస్వామిక పోరాటాల్లో వ్యవస్థీకృత హింసలో బలైపోయిన వాళ్ళందర్నీ స్మరించుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రసాదం బొబ్బిలి పట్టణంలో పుట్టి శ్రీకాకుళం పోరాటం పేరలతో విప్లవ రాజకీయాల్లోకి వచ్చారని ప్రజా విప్లవ ఉద్య మాన్ని నిర్మించడానికి కార్మిక ప్రజా సంఘాలు స్థాపించారని అప్పటికే ఉన్న వివిధ సంఘాల్లో చేరి పనిచే యడం ప్రారంభించారని ప్రధానంగా బొబ్బిలి పట్టణంలో కార్మికుల కోసం పట్టణ కళాసి సంఘాన్ని ఏర్పాటుచేసి అనేక పోరా టాలు చేశారన్నారు. విప్లవ ఉద్యమంలోకి కార్మిక రైతాంగాని సమీకరించడానికి అవసరమైన నిర్మాణాలను చేపట్టారని, తొలి దశలో సిపిఐ ఎంఎల్ పార్టీ యూనిట్ నాయకత్వంలో పనిచేసే ఆ పార్టీ విప్లవ పార్టీ సహాయకుడిగా ఉత్తరాంధ్రతోపాటు దేశంలో మరికొన్ని ప్రాంతాల్లో ప్రజా పోరాటాలను మార్గదర్శకత్వం వహించారని అన్నారు .పార్టీ యూనిట్ 1998లో కామ్రేడ్ గంటి ప్రసాదం పాత్ర ఉందన్నారు. తర్వాత అజ్ఞాత విప్లవ ఉద్యమంలోకి ప్రసాదం వెళ్లిపో యారని ప్రభాకర్ పేరుతో ఏపీ కమిటీ విప్లవ పార్టీ అధికార ప్రతినిధిగా పనిచేశారన్నారు. ఔరంగబాదులో అరెస్టై జైలు జీవితం గడిపి విడుదలయ్యారని అమరుల బంధుమిత్రుల సంఘంలో చేరారని సంస్థల నాయకుడిగా విప్లవ భావజాలం ప్రచా రానికి కృషి చేశారన్నారు. అప్పటికీ గుమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో తిరిగి ప్రజాసంఘాలను కూడగట్టారని అన్నారు. విప్లవ ఉద్యమాలను పోరాటాల్లోకి సమీకరించారని అన్నారు. ఈ క్రమంలో విప్లవ ఉద్యమం మీద అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరంభించిన ఆపరేషన్ గ్రీన్ హంట్ కు వ్యతిరేకంగా విప్లవ ప్రజాస్వామ్య శక్తులతో ఉద్యమం ముందుకు తీసుకువెళ్లారని అన్నారు. ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా అమరుల బంధుమిత్రుల సంఘం పద్మకుమారి, రాష్ట్ర నాయకులు పి ప్రసాద్, ఏపీ సీఎల్ సి వీక్షణం ఎడిటర్ ఎస్ చిలకా చంద్రశేఖర్ ఎస్ వేణుగోపాల్, వైవెంకటేశ్వర్లు, ప్రగతిశీల కార్మిక సమైక్య రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, విరసం నేత పాణి, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు మెరిగాని గోపాలం, ప్రముఖ న్యాయవాది భారత్ కమ్యూనిస్టు పార్టీ ఏరియా కార్యదర్శి కండాపు ప్రసాదరావు, సిపిఎం నాయకులు పిశంకర్రావు, రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేమిరెడ్డి లక్ష్మంనాయుడు పాల్గొన్న ఉన్నారని ప్రజా కళామండలి గాయకులతో విప్లవ గేయాలు ఉంటాయని తెలిపారు. ఈ వర్ధంతి వేడుకలు సభకు ప్రజలు ప్రజాసంఘాలు, వ్యాపారులు ఉద్యోగులు ఉద్యోగ సంఘ నాయకులు ఆర్థిక చేయూత నిచ్చి సహకరించాలని కోరారు.

ఏళ్ల నాటి కాలువ సమస్య తీరింది ....

యుద్ధ ప్రాతిపదికన నిర్మించిన ఉప సర్పంచ్ దంపతులు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామి లోని దొండపర్తి జంక్షన్లో ఉన్న ఓ కాలువ సమస్య ఏళ్ల తరబడి పరిష్కారం కాలేదు. దీంతో ఎస్సీ కాలనీ, రెల్లిపేట, దొండపర్తి జంక్షన్ ప్రాంతాలలో నివసించే ప్రజల మురుగనీరు అంతా కాలువ నుంచి వెళ్లక పోవడంతో నరకం చూశారు. వర్షం వస్తే ఇల్లంతా చెరువులా మారేది. ఏళ్ల తరబడి ఉన్న ఈ సమస్యను పరిష్కరించమని ఎంతమంది అధికారులకు, నాయ కులకు చెప్పిన ఎవరూ పట్టించుకునేందుకు ముందుకు రాలేదు. అందుకు కారణం ఈ కాలువ నిర్మించాలంటే భగీరథ ప్రయత్నమే చేయాలి. కానీ గ్రామంలో అభివృద్ధికి పెద్ద పేట వేసే ఉప సర్పంచ్ అల్లు పద్మ, స్థానిక వైసీపీ నేత అల్లు సత్యాజి దంపతులు ఈ కాలువ సమస్యలను పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. అంతేకాక యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి దాదాపు నెల రోజుల్లో కాలువ పనులను పూర్తి చేశారు. ప్రస్తుతం ఈ కాలువ కారణంగా స్థానికంగా నివసించే ప్రజలు సంతో షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల కోసం ఎదురు చూడకుండా తన సొంత నిధులతో నిర్మాణం చేసి ప్రజల ఇబ్బందులు తొలగిస్తున్న ఉపసర్పంచ్ దంపతులను స్థానిక ప్రజలంతా అభినందిస్తున్నారు.

శ్మశాన వాటిక రహదారికి మోక్షం

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో కొండ లావేరు పంచాయతీ మధుర గ్రామమైన బాదం శ్మశాన వాటిక రహదారికి ఎట్టకేలకు మోక్షం కలిగింది వివరాల్లోకి వెళ్ళగా గత కొన్నేళ్లుగా స్మశాన వాటికకు రహదారి లేకపోవడంతో ద హన సంస్కారాల సమయంలో పొలాల్లో నడుచుకుంటూ గట్లపై వెళ్లేవారు ఆసమయాల్లో వారి యాతన వర్ణాతీతం ఈ విషయాన్ని మండల పెద్దలు దృష్టికి గ్రామస్తులు తేవడం రైతుల స్వచ్ఛందంగా రహదారికి పొలాలు వేసేందుకు అంగీకరించడంతో మండల పెద్దలు సిరువూరు రమణ రాజు, తాడ్డి వేణుగోపాలరావు కోట్ల విశ్వేశ్వరరావు స్పందించి తక్షణమే గ్రామస్తులు జరిగింది ఒప్పించి రహదారి వేయడం జరి గింది. దీంతో ఆ గ్రామ ప్రజలు ఏళ్ల తరబడి ఉన్న సమస్య పరిష్కా రమైనట్ల అయ్యింది ప్రభుత్వం తక్షణమే స్మశాన వాటిక అభివృద్ధి పనులు చేపట్టాల్సిందిగా గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

వడదెబ్బతో వృద్ధుడు మృతి

విశాలాంధ్ర-జామి: మండలంలోని చింతాడ గ్రామంలో వడదెబ్బతో ఓ వృద్ధుడు మరణించాడు. గ్రామానికి చెందిన దేగల సన్యాసి(70) ఆదివారం మధ్యాహ్నం ఎస్ కోట నుంచి చింతాడ గ్రామానికి ఆటోలో వస్తుండగా ఆటోలోనే సొమ్మసిల్లిపోయాడు .చింతాడ వచ్చేటప్పటికి ఆయనకు తెలివి లేకపోవడంతో ఆటో డ్రైవర్ వెంటనే చింతాడలోని ఆయన కుటుంబ సభ్యులకు తెలియజేశాడు. అనంతరం 108 వాహనాన్ని రప్పించి ఎస్ కోట సిహెచ్సికి తరలించే లోగా సన్యాసి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఎండ తీవ్రతకు తట్టుకోలేక మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి ఒక కుమారుడు, కోడలు, ఇద్దరు మనవరాలు ఉన్నారు .

అమర్నాథ్ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి: అమ ర్నాథ్ ను హత్య చేసిన నిందితుల ను కఠినంగా శిక్షించాలని విజయ నగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున కోరారు. ఆది వారం మెరకముడిదాం మండల టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ చెరుకుపల్లి మండలం రాజోలులో శుక్రవారం ఉదయం ఉప్పాల అమర్నాద్ అనే బాలుడు ను అత్యంత పాశవికంగా హత్యచేయటం దారుణం అని అన్నారు. చిరుప్రాయంలోనే తండ్రి కోల్పోయినా మొక్కవోని ధైర్యంతో కుటుం బానికి కొండంత అండగా నిలుస్తూ నాన్న లేని లోటును తీరుస్తున్న బాలుడు ఉప్పాల అమర్నాథ్ అని కొనియాడారు. తన అక్కను వేధించవద్దని చెప్పినందుకు పెట్రోలు పోసి తగలబెడతారా అని ప్రశ్నించారు. అందుకు పాల్పడిన నిందితులను ఎన్ కౌంటర్ చేస్తారా? వారికి ఏం శిక్షవేస్తారని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక సామాన్య ప్రజానీకంపై విపరీతంగా దాడులు పెరిగాయి అని అన్నారు. వైకాపా పాలనలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని అన్నారు. వైసిపినాయకులు నేరగాళ్లను ప్రోత్సహిస్తోందని అందుకే ఈ నాలుగేళ్లలో అమాయ కులను హత్య చేస్తున్నారుని నాగార్జున ఆరోపించారు. అమర్నాథ్ ను హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని నాగార్జున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాడ్డె సన్యాసినా యుడు, పైల బలరాం, మండల చంటి, సారేపాక సురేష్ బాబు,ముల్లు రమణ,మహంతి అప్పలనాయుడు, మహంతి రమణమూర్తి, పిన్నింటి సన్యాసి నాయుడు, గవిడి నాగరాజు, పెందుర్తి సింహాచలం, పెరిచర్ల భాస్కర రాజు, ముదునూరు కృష్ణరాజు, రెడ్డి పైడన్నా, రెడ్డి ఆనంద్,గొర్లె రామకృష్ణ, చల్ల శ్రీరామ్, గంట్యాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మండలానికి ఇద్దరు ఎంఈవోల నియామకం

విశాలాంధ్ర-తెర్లాం: మండలానికి ఇద్దరూ మండల విద్యాశాఖ అధికారులుగా ఆదివారం జరిగిన కౌన్సిలింగ్లో నియమింపబడ్డారు. మొదట ఎంఈఓ గా ప్రస్తుతం పనిచేస్తున్న జె త్రినాధరావు, రెండవ ఎంఈఓ గా తెర్లాం హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆర్ పాపారావు నియమింపబడ్డారు. అయితే ప్రస్తుత విద్యా సంబంధిత అంశాలలో భాగంగా పరిపాలన సౌలభ్యం కొరకు నియమించినట్లు వా తెలిపారు. నూతనంగా నియమింపడ్డ ఎంఈఓ లో ప్రభుత్వము ఏదైతే బాధ్యతలు అప్పగించారు తూచా తప్పకుండా నెరవేరుస్తామని వారు తెలిపారు.

అంతర్ జిల్లా సరిహద్దు వద్ద భారీగా ఇసుక దందా..

- ఐతన్నపాలెం కేంద్రంగా ఇసుక అక్రమ రవాణా
- గ్రామ సమీపంలో భారీగా ఇసుక నిల్వలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ శివారు ఐతన్నపాలెం కేంద్రంగా పెద్దఎత్తున రాత్రివేళల్లో ఇసుక అక్రమ రవాణా దందా జోరుగా సాగుతోంది. ఈ ప్రాంతానికి చెందిన కొందరు అల్లూరి సీతారామరాజు జిల్లా సరిహద్దుతో పాటు విజయనగరం జిల్లా సరిహద్దుల్లో ఇసుకను గుట్టలుగా వేస్తున్నారు. ఈ రెండు ప్రాంతాలకు సంబంధించిన గోస్తనినదిలో ఇసుకను పెద్ద ఎత్తున తవ్వి నిల్వ చేస్తున్న ఇసుకను ట్రాక్టర్లతో రాత్రివేళల్లో పెద్ద ఎత్తున గంట్యాడ, ఎస్.కోట, అనంతగిరి మండలాలకు తరలిస్తున్నారని పలువురు చెబుతున్నారు. ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకుని తమ ఇసుక రవాణాను జోరుగా సాగిస్తున్నారు. అంతేకాకుండా ఇసుక రవాణా కోసం ఈ ప్రాంతంలో గంజాయి స్మగ్లర్లు గోస్తని అనుసంధానమైన గెడ్డల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక కల్వర్టుల నుంచి వీరి ఇసుక దందానుకొన సాగించడం విశేషమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. వీరికి అడ్డూ అదుపు లేకపోవడంతో ట్రాక్టర్ ఇసుకను రూ.7000 వరకు విక్రయిస్తూ లక్షల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ జేబులో వేసుకుంటున్నారు. ఏదాదికాలంగా వీరి వ్యాపారం జోరుగా సాగుతున్నా వీరిపై ఏ ఒక్క శాఖ కూడా కన్నెత్తి చూడక పోవడం ఆశ్చర్యం కలిగి స్తుంది. పోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖలు వీరిపై దృష్టి సారించకపోవడం ఇసుక మాఫియా పాలిట వరంగా మారిందంటున్నారు. అంతేకాక ఈ ప్రాంతాన్ని ఏకంగా వీరు తమ అడ్డాగా భావిస్తూ ఎవరు తమ సొంత ఇంటి అవసరాల కోసం ఇసుక కోసం వచ్చినా వారిని తమ మనుషులతో తరిమికొట్టించడం, బెదిరిం చడం చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. వీళ్ల పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నా ఎవరు అడ్డుకోవడం లేదని, దీంతో వీరు చెలరేగడంతో పాటు తమ సొంత ఇంటి నిర్మాణానికి గానూ ఇసుక కోసం వెళితే తమను అడ్డుకొని వెనక్కి పంపిస్తున్నారని, మరోసారి ఈ ప్రాంతంలో కనిపిస్తే మీ సంగతి తెలుస్తామని బెదిరింపులకు దిగుతున్నా రని పలువురు వాపోయారు. వీరి ఆగడాలను ఇప్పటికైనా అధికారులు అరికట్టాలని కోరుతున్నారు.

ఎస్.ఐ తారకేశ్వరరావు వివరణ..

ఈ విషయంపై ఎస్ఐ జె.తారకేశ్వరరావుని వివరణ కోరగా ఈ ప్రాంతంపై దృష్టి సారిస్తామని, పటిష్ట నిఘాను ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణా, ఇసుకాసురుల దందాను అడ్డుకుంటామని పేర్కొన్నారు.

ఇంటింటికీ సంక్షేమం.. గడపగడపనా సంతోషం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 33వ డివిజన్ పరిధిలో ఆదివారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ముచ్చు లయ యాదవ్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన పట్ల ప్రజాస్పందనను ఆరా తీశారు. ఈ సందర్భంగా వారికి అడుగడుగునా మహిళలు మంగళహారతులిచ్చి, కుంకుమ తిలకాలను దిద్దారు. తమ పర్యటనలో గుర్తించిన, స్థానికులు తీసుకొచ్చిన పలు సమస్యలకు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి.. అక్కడికక్కడే పరిష్కారం చూపారు. కాలువలు, రహదారులు అవసరం అయిన చోట.. వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచిం చారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్ పర్సన్ నడిపేన శశి భార్గవి, జోనల్ ఇన్చార్జి ఎం. బాల బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాలన పట్ల ప్రజాస్పందన ఏ విధంగా ఉందో తెలుసుకు నేందుకు, సంక్షేమ కార్యక్రమాలు అందుతున్న తీరును పరిశీలించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చక్కటి వేదికగా నిలిచిందన్నారు. నగరంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో ప్రజలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలూ అందుతున్నాయన్నారు. దీనివల్ల ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, నియోజక వర్గ శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామిని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జోనల్ ఇన్చార్జి బొద్దాన అప్పారావు, స్థానిక కార్పొరేటర్ జీవీ రంగారావు, డివిజన్ నాయకులు, వివిధ శాఖల అధికారులు, సచివా లయ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో సత్తాచాటిన ఓబిసి విద్యార్ధులు

ఓబిసిలో1 వ ర్యాంకును సాధించిన పార్వతీపురం మన్యంజిల్లా కేంద్రానికి చెందిన దాసరి సాకేత్ నాయుడు

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం: శనివారం ఐఐటీ గువాహటి విడుదల చేసిన జేఈఈ అడ్వాన్స్‌డ్-2023 పలితాల్లో మొదటి 10వ ర్యాంకుల్లో (1, 2, 4, 7, 9, 10ర్యాంకులు) ఆరు ర్యాంకులను రెండు రాష్ట్రాలకు చెందిన తెలుగువారే సాధించి చత్తాచాటారు. మొదటి పది ర్యాంకులో జస్టు మిస్ అయి అల్ ఇండియాలో 12వ ర్యాంకును, అల్ ఇండియా ఓబిసిలో 1వ ర్యాంకును సాధించిన దాసరి సాకేత్ నాయుడు పార్వతీపురం మన్యంజిల్లా ప్రతిభని, ఖ్యాతిని అల్ ఇండియాలో చత్తా చాటాడు.దాసరి సాకేత్ నాయుడు తల్లిదం డ్రులు సురేష్ నాయుడు,అనితలు ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులే. గరుగుబిల్లి మండలానికిచెందిన వీరిద్దరు గరుగుబిల్లి మండలంలోని పనిచేస్తూ, పార్వతీపురం పట్టణంలోని గణేష్ నగర్లో ఉంటున్నారు. తమ అబ్బాయి అల్ ఇండియాలో 12వ ర్యాంకు, ఓబిసిలో 1వ ర్యాంకు సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇదేమండలానికి చెందిన శంబంగి వర్షిణి అల్ ఇండియా ర్యాంకు 929 సాధిం చగా, ఓబిసిలో 156వ ర్యాంకు సాధిం చింది. ఈమె తల్లిదండ్రులు నరసింహ మూర్తి, భవానీదేవిలు ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులే. వారు కూడా గరుగుబిల్లి మండలంలోని పనిచేస్తూ పార్వతీపురం పట్టణంలోని గణేష్ నగర్లో ఉంటున్నారు. వారు పలితాలు తెలిసిన వెంటనే పాపకు స్వీట్లు తినిపించి అభినందించి ఆనందాన్ని అందరితో పంచుకున్నారు. మన్యం జిల్లా లోని సీతానగరం మండలం చినబోగిలిలో టీచర్ గా పనిచేస్తున్న పెద్దింటి శ్రీనివాసమోహనరావు, పిరిడి సచివాలయంలో మహిళా సంరక్షణ పోలీస్ గా పనిచేస్తున్న అమ్మడమ్మల కుమారుడు పెద్దింటి శ్రీబాలాజీఅభిషేక్ అల్ ఇండియాలో 472వ ర్యాంకు, ఓబిసిలో 67వ ర్యాంకును సాధించాడని తల్లిదండ్రులు చెప్పారు. తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. మన్యంజిల్లాలోని సీతానగరం మండలంలోని జోగమ్మపేట ప్రతిభ కళా శాలలో సీనియర్ ఇంగ్లీష్ లెక్చరర్‌గా పనిచేసి ఇటీవల పాచిపెంట మండలంలోని పి.కోనవలస గురుకుల కళాశాలకు బదిలీ జరిగిన ఈదుబిల్లి లక్షున్నాయుడు, సాలూరుమండలంలోని కొత్తవలసలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న శారదదేవీల కుమారుడు ఈదుబిల్లి కార్తీక్ అల్ ఇండియాలో 474వ ర్యాంకును, ఓబిసిలో68వ ర్యాంకును సాధించాడు. తమఅబ్బాయికి ర్యాంకు సాధించడం పట్ల ఆతని తల్లిదం డ్రులు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని కొమ రాడ మండలంనకు చెందిన నీరస శ్రీనివాసరావు, పార్వతిల కుమారుడు నీరస వెంకట సంతోష్ అల్ ఇండియాలో 1017వ ర్యాంకును, ఓబిసిలో 174వ ర్యాంకును సాధించాడు. ఇతని తల్లిదండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే. వారు కూడా పట్టణంలోని గణేష్ నగర్లో ఉంటున్నారు. ర్యాంకులు సాధించిన వారంతా గ్రామీణ ప్రాంతాలలో పుట్టి పట్టణ ప్రాంతాల్లో ఉంటున్నారు. చిన్నప్పుడునుండి వారి తల్లిదండ్రుల మార్గ దర్శకాలు, క్రమశిక్షణ, పోటీతత్వం, కార్పొరేట్ కళాశాలలో వారిచ్చే తర్ఫీదు, కోచింగులో సమయ పాలన పాటించడం, కష్టపడిచదవడం ద్వారానే వారంతా మంచిర్యాంకులను సాధించారు. ఇప్పటికే వీరంతా ఏపి, తెలంగాణ ఎంసెట్ ,తదితర పోటీ పరీక్షలలోకూడా మంచిర్యాంకులు సాధించిన సంగతి తెలిసిందే.వారు కోరుకున్న ఐఐటీ కళలు నెరవేరడం ఎంతో అభినంద నీయం. పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యాప్రమాణాలు, పలితాలు సాధించేదిశగా అడుగులువేయడం ఎంతో ఆనందంగా కనిపిస్తుంది. పేరుకు మన్యంజిల్లాగా ఉన్న మన్యంలో ఉండే మన వారు విద్యా రంగంలో, పోటీప్రపంచంలో మేమేసాటని ఇటీవల అన్నిపలితాల్లో చత్తాచాటుతున్న తీరు అద్భుతం.

జాబ్ మేళాను సద్వినియోగపరచుకోండి

జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయికుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఈనెల 20వ తేదీన స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువకులు సద్వినియోగపరుచుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యు.సాయికుమార్ కోరారు. ఉపాధికల్పనలో భాగంగా బీటెక్ (సిఎస్ ఈ & ఐటి 2020 నుండి 2023) సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించి వారు సాఫ్ట్వేర్ డెవలపర్ గా మరియు ఎంబీఏకంప్లీట్ చేసుకున్న వారికి హెచ్ ఆర్ మరియు అడ్మిన్ స్ట్రేషన్ మరియు పదవ తరగతి , ఇంటర్మీడియట్, ఐటిఐ కంప్లీట్ చేసుకున్న వారు ఆపరేటర్స్ వై ఎస్ కె ఇన్ఫోటెక్ కంపెనీ నందు ఉద్యోగాలు కల్పించ బడతాయని, అదే విధంగా ఇంటర్, డిగ్రీ చదువుకున్న యువతి యువకులు వరాహ కంపెనీ నందు పార్వతీపురం లోకల్ ఉద్యోగాలు కలిపించబడును.18 నుండి 30 సంవత్సరములు మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులకు తమ వివరములను ఏపీ ఎస్ ఎస్ డి సి వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమే,ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్,1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం తొమ్మిది గంటలకు డ్రైవ్ జరుగు ప్రదేశంలో హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరములకు 9182398325, 7997299739 నందు సంప్రదించాలన్నారు.

రెండో మండల విద్యాశాఖాధికారిగా మువ్వల వెంకటరమణ

విశాలాంధ్ర-సీతానగరం: మండల రెండో విద్యాశాఖా ధికారిగా మువ్వల వెంకట రమణను నియమిస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులను జారీ చేశారు. ఇంతవరకు ఎంఈఓ గా ఉన్న జి.సూరిదేముడు మొదటి విద్యాశాఖఅధికారిగా కొనసాగ నుండగా, తోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మువ్వల వెంకట రమణ సోమవారం రెండో మండల విద్యాశాఖాధికారిగా జాయిన్ కానున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు.

మక్కువలో పులి పాదముద్రలు

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో బంగారు వలస గ్రామంలో పులి పాదముద్రలు గుర్తించారు ఫారెస్ట్ అధికారులు ఇది పులి అడుగులు తెలుసుకొని. నిర్ధారించారు బంగారు వలస కోన దెబ్బగడ్డ ఆదారి విలేజెస్ ప్రజల్ని కలిసి ప్రజలకి ధైర్యాన్ని చెప్పి ఆరుబయట ఆవులను కట్టరాదు రాత్రి ఆరు దాటితే బయటికి రాకూడదు కొన్ని జాగ్రత్త చెప్తూ ప్రజల్ని అప్రమత్తం ఉండాలి చేస్తున్నారు ఎఫ్ ఎస్ ఓ నారాయణరావు పై వివరాలు తెలిపారు.

నేడు బూర్జ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలుపుదల

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని బూర్జ సబ్‌స్టేషన్ పరిధిలో పలు గ్రామాల్లో విద్యుత్ వైర్లు సరిచేయడం, మరమ్మత్తుల దృష్ట్యా సోమవారం ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ ఏఈ కోట్ల సోమేశ్వరరావు తెలిపారు. ఇటీవల విద్యుత్ డిఈ పరిశీలనలో వైర్లు వేలాడిన తీరును పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించగా బూర్జ పరిధిలోని పనులు చేయడం జరుగుతుందని చెప్పారు.కావున విద్యుత్ వినియోగదారులుదీన్ని గమనించి సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తాచాటిన పాలకొండ విద్యార్థి

విశాలాంధ్ర-పాలకొండ: పట్టణ పరిధి, 16వ వార్డు చీమలవీధికి చెందిన అంపిలి హేమంత్‌కుమార్ జేఈఈ అడ్వాన్స్‌డ్ ఓపెన్ కేటగిరిలో 866 ర్యాంకు సాధించి, అలాగే ఓబీసీ కేటగిరి ర్యాంకులో 146వ ర్యాంకు సాధించిన తన ప్రతిభను కనబరిచాడు. తల్లిదండ్రులు తల్లి అంపిలి రామకృష్ణ తాపీమేస్త్రీగా పనిచేస్తూ రోజు వారీ కూలీగా పనులకు వెళు తుంటాడు. తల్లి లక్ష్మి గృహిణి, ఈ నేపథ్యంలో కుమారుడు హేమంత్‌ను కష్టపడి చదివిస్తున్నారు. ఈ సందర్భంగా హేమంత్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు కూలిపనులు చేస్తూ తనను చదివిస్తున్నారని, వారి ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలనేదే తమ ధ్యేయమని తెలిపారు. ఈ సందర్భంగా 16వ వార్డు కౌన్సిలర్ కె. అనురాధ, వైసీపీ నాయకులు కడగల వెంకటరమణలు హేమంత్‌ను అభినందించారు.

సైన్స్, చరిత్ర పాఠాలు తొలగించడం అశాస్త్రీయం

జెవివి, యుటిఎఫ్ రౌండ్ టేబుల్‌లో వక్తలు



విశాలాంధ్ర-బెలగాం : జెవివి, యుటిఎఫ్ సంయుక్తంగా ఆదివారం స్థానిక ఎన్జీఓహెూంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రముఖ రచయిత, కవి గంటేడ గౌరు నాయుడు అధ్యక్షతన నిర్వహించాయి. సమావేశంలో బిజెపి ప్రభుత్వం సమాజంలో అశాస్త్రీయ విధానాలను పెంపొందిస్తుందని అభిప్రాయపడింది. ఈ సమావేశంలో వక్తలు మాట్లా డుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం రేషనలైజేషన్ ఆఫ్ సిలబస్ పేరుతో సైన్స్ డార్విన్‌నిజమ్ ను, ప్రత్యుత్పత్తి పాఠాలను అలాగే ఫిజిక్స్ లో ఎలక్ట్రోమాగ్నటిజమ్ ను, ఎనర్జీ పాఠాలను తొలగించారని, చరిత్రలో కొన్ని అంశాలు మొగలుల పరిపాలన, టిప్పు సుల్తాన్ చరిత్రను తొలగించారని, పాలిటిక్స్ లో ప్రజాస్వామ్యం అనే పాఠాన్ని తొలగించారని అన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న గంటేడ గౌరు నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల మనసులలో విషపు భావజాలాన్ని ఎక్కించాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని దీన్ని తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మహేష్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. మురళీ మోహన్ రావు, శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చలపతిరావు, ఎన్జీఓ నాయకులు సత్యనారాయణ, పిఈటి సంఘ నాయకులు మురళీ, ఎస్ఎఫ్ఐ నాయకులు పి. రాజశేఖర్, సైన్స్ ఉపాధ్యాయులు దాసు, రామకృష్ణ, సతీష్ రాజ్, ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

గళావిల్లి లో నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-బెలగాం: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా గ్రామాల్లోనే ప్రజలకు ప్రభుత్వ సేవలు అందిస్తున్న సందర్భంగా ప్రతి సచివాలయం పరిధిలో పక్కా ప్రభుత్వ భవనాలను మంజూరు చేయడమే కాకుండా వాటి నిర్మాణాలను సహితం చక చకా పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. ఈ సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గం, బలిజిపేట మండలం, గళావిల్లి గ్రామంలో 40లక్షల రూపాయల ఎనర్జీఎస్ నిధులతో ఇటీవల నూతనంగా నిర్మించిన సచివాలయం భవనంను ఆదివారం ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం చేసి ప్రజలకు అంకితం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ మామిడి చంద్ర చూడామణి పాల్గొని నూతన భవనం గదులను ఎమ్మెల్యేతో పాటు కలసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం సచివాలయంలో గ్రామ సర్పంచ్ కు కేటాయించిన గదిలో ఆమె ఆశీనులవ్వగా ఎమ్మెల్యే, చైర్మన్, అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామ ప్రజలకు నేరుగా వారి ముంగిటనే సేవలు అందించడం జరుగుతుందని, దీనితోపాటుగా గ్రామాలలో ప్రతి సచివాలయానికి సొంత భవనం సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా గ్రామంలో కోట్లాది రూపాయల విలువగల ఆస్తులను సమకూర్చి గ్రామ స్వయం ప్రతిపత్తికి కృషి జరుగుతుందని తెలిపారు. కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు పి.మురళీకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, స్థానిక వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండే ఎండలతో ప్రజలు బెంబేలు

- ఉదయం నుంచే రోడ్లు నిర్మానుష్యం
- 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు

విశాలాంధ్ర - శృంగవరపుకోట: గత కొద్ది రోజులుగా మండే ఎండలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు భానుడు నిప్పులు కురిపించాడు. మండ లంలో 43డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు వేడికి తట్టుకోలేక విలవిలలాడిపోయారు. నిత్యం కళకళ లాడే విశాఖ-అరకు, ధర్మవరం-విజయనగరం ప్రధాన రహదారుల్లో రోడ్లు నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. ఇక ఎప్పుడూ రద్దీగా ఉండే బొడ్డవర జంక్షన్తో పాటు పలు రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. ఉదయం 8 గంటల సమయానికే అధికమైన ఎండవేడి తగలడంతో ప్రజలు ఇళ్ల నుంచి పైకి వచ్చేందుకు పలు అవస్థలు పడ్డారు. చిన్న చిన్న పనులపై బయట కు వచ్చిన వారు నెత్తిన గొడుగులు వేసుకుని కొందరు, మరికొందరు టోపీలు, తువ్వాళ్లు కప్పుకుని, ముఖానికి రుమాలు వంటివి చుట్టుకుని పరుగులు తీసారు. ఇదే సందర్భంలో పలువురు మాట్లాడుతూ ఇన్నాళ్లా అడపాదడపా తుపాను వర్షాలు కురవటంతో ఎండలు తెలిసిరాలేదని, ఈ రోజు వేసవి ఎండలో నుంచి వెళ్తుంటే మంటల్లోంచి వెళు తున్నట్టుగా ఉందని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా ఎండవేడికి శ్లాబ్, కాలనీ ఇళ్లలో ఉండలేక పలు గ్రామాల్లోని ప్రజలు చెట్ల నీడన సేద తీరుతున్నట్టు వ్యాఖ్యానించారు.

- తగిన జాగ్రత్తలు తీసుకోండి

అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో పనులపై ఇళ్ల నుంచి రోడ్లపైకి వచ్చే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వీలైనంత మేర ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4గంటల లోపు ఎండలో బయటకు రాకుండా ఇళ్లలో ఉండటం మేలన్నారు. ఒకవేళ ఎండలో బయటకు వచ్చిన వారు వదులైన కాటన్, ఖద్దరు రకం దుస్తులను వేసుకోవాలని, వీలైనంతలో లైట్ కలర్ దుస్తులనే వాడాలని, నడిచేవారు తప్పనిసరిగా గొడుగు వేసుకోవాలన్నారు. ఎప్పటి కప్పుడు చల్లని నీరు, ఉప్పు కలిపిన మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్ళ, బార్లి, గెంజి, ఐస్ కలపని పళ్ల రసాలు వంటి ద్రవపదార్థాలు తరచుగా తాగాలి.

..డాక్టర్ ఎస్.వి.సత్యశేఖర్, సీహెచ్సీ, శృంగవరపుకోట.

నేటినుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

విశాలాంధ్ర-పార్వతీపురం : స్థానిక శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీకళాశాలలో 2023-2024 విద్యాసంవత్సరంలో ప్రథమ డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియ నేటితో ప్రారంభం జరుగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు.మొదటి సంవత్సరం డిగ్రీలో చేరవలసిన విద్యార్థులు నేరుగా కళాశాలకు తమ ధ్రువపత్రాలతో హాజరైతే ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ కూడా కాలేజీలోనే చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలో అన్ని రకాల సౌకర్యాలు, మంచి బోధనసిబ్బంది, పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు ఉన్నందున కళాశాలలో జాయిన్ కావాలని కోరారు.కళాశాలలో బి.ఎ-పొలిటికల్ సైన్స్, అర్థశాస్త్రం, సోసియాలజీ, బికాం జనరల్ కామర్స్, బిఎస్సీలోమేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టుల కలిగిన కోర్సులు అందుబాటులోఉన్నాయని ప్రిన్సిపాల్ వివరించారు. మరిన్ని వివరాలకోసం కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

రోటరీ అధ్యక్ష,కార్యదర్శులకు అభినందనలు

విశాలాంధ్ర-బొబ్బిలి: అంతర్జాతీయ రోటరీ సంస్థ లో భాగంగా బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా భాద్యతలు నిర్వహిస్తున్న రొటేరియన్ జె సి రాజు, రొటేరియన్ శ్రీ హరి లను ఆదివారం రోటరీ జిల్లా 3020 గవర్నర్ ఆర్ సుబ్బారావు కాకినాడలో నిర్వహించిన రోటరీ ఫౌండేషన్ సెమినార్ లో వారిని సత్కరించారు.ఈసందర్భంగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ (23-24) ఆర్ సుబ్బారావు మాట్లాడుతూ బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు క్లబ్ ను నడిపించటంలో, సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో ,శిక్షణా కార్యక్రమాలు కు హాజరై ఉత్తమ పనితీరు కనపరచారని తెలియ చేస్తూ ఫౌండేషన్ సెమినార్ చైర్మన్ డాక్టర్ కల్యాణి చక్రవర్తి,డిస్ట్రిక్ట్ కార్యదర్శి భాస్కర రావు ల తో కలిసి వెండి నాణేలను బహుకరించి అభినందించారు.రోటరీ అసిస్టెంట్ గవర్నర్ తూముల కార్తిక్, మెంబర్షిప్ చైర్ చంద్ర కిషోర్, ప్రాజెక్ట్ సర్వీస్ చైర్ జి శ్రీనివాసరావు, పోలియో చైర్ సజ్జ అప్పల రాజు, ఉపాధ్యక్షులు నాగరాజు క్లబ్ కార్యనిర్వాహక కార్యదర్శి కె రామ కృష్ణ, డేవిడ్ జె విక్టర్ లు హర్షం వ్యక్తం చేశారు.

మాతా బుజ్జి క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక కనపాక 46వ డివిజన్ లో మాతా బుజ్జి క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం ఉదయం పైడిమాంబ కాలనీ క్రీడా మైదానంలో ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు (సి.హెచ్.రమణ) టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాతా బుజ్జి, అతిథిగా హాజరైన రమణ మాట్లాడుతూ గత పన్నెండ్లుగా మాతా బుజ్జి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నామని, యువతలో క్రీడా స్ఫూర్తిని నింపందుకే ఈ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు, గెలుపొందిన క్రికెట్ జట్టుకు పెద్దలు,గౌరవనీయులు మాజీ కేంద్ర మంత్రివర్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు జన్మదినమైన జూన్ 26, సోమవారం నాడు ఆయన చేతులమీదుగా బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్టడ శ్రీను, హరిదేసి శ్రీను, సిరికి మురళి, బొత్స నాని, సందీప్ పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళా కార్యకర్తలు

విశాలాంధ్ర -వేపాడ: మండ లంలోని సోంపురం గ్రామంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకుల ఆత్మీయ సమ్మేళన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పల బుచ్చి రాంప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా చంద్రబాబు మహిళల కోసం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను క్లుప్తంగా మహిళలకు వివరించారు.మహానాడు వేదికగా మహిళలకు మహాశక్తిలో భాగంగా మేనిఫెస్టోలో వరాల జల్లు కురిపించినందుకు గాను బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళలతో తెలుగుమహిళా కమిటీలతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు లాలం అర్జునరావు, నిరుజోగి అమ్మ తల్లి నాయుడు,సోంపురం టిడిపి సీనియర్ నాయకులు గొర్రెపోటు రాము,మాజీ ఎంపీపి రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు దాసరి లక్ష్మి,జాగరపు దేముడు,జాగరపు రాము,గొర్రిపోటు పైడితల్లి మాస్టర్,మల్లా వెంకటరమణ,గొర్రెపోటు సంజయ్,నెక్కల సత్యనారయణ,గొర్రెపోటు సింహాద్రి (నల్లబాబు),నెక్కల కృష్ణ,కాపుగంటి వెంకటరావు,గుప్తా,గొర్రుపోటు ప్రసాద్, గోకాడ అచ్చెన్నాయుడు (మద్దాలు), నాగభూషణం,చిటికిరెడ్డి అవతారం,వడాల వెంకటరమణ, దములూరి గోవింద, దేముడునాయుడు, బోజంకి మహేశ్వరరావు,రంధి మహేశ్వరరావు, గోకేడ సత్యం,కోన సత్యం,ఏడువాక రామకృష్ణ,నాగిరెడ్డి ముత్యాలనాయుడు,రావాడ రాము,భూసరి కృష్ణ కుమార్,నిరుజోగి బంగారు నాయుడు మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు,సొంపురం గ్రామ టీడీపీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు,అధిక సంఖ్యలో మహిళలు,రైతులు,యువత మరియు తదితరులు పాల్గొన్నారు.

కొండ తామరపల్లి లైబ్రరీకి కాంపిటేటివ్ బుక్స్ వితరణ

విశాలాంధ్ర -గంట్యాడ : మండలంలోని కొండ తామరపల్లి గ్రామంలో గల శాఖ గ్రంథాల యానికి డీఎస్సీ, గ్రూప్ 2, మరియు ఇతర కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అవుతున్న పేద విద్యార్థులకు రావాడ మంగమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా రావాడ రామచంద్రరావు వారి కుమారుడు ముత్యాల నాయుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నేటి పోటీ పరీక్షకు సిద్ధం కావాలంటే కాంపిటీటివ్ పుస్తకాలు చాలా అవసరమని ఖర్చుతో కూడుకున్న కాబట్టి చాలామంది విద్యార్థులు కొనే పరిస్థితి ఉండదు అందువల్ల విద్యార్థులకు అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నించామని ఆయన తెలిపారు. విద్యార్థులంతా ఉపయోగించుకుని పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడెల ముత్యాల నాయుడు, కోడెల శ్రీను, అనపర్తి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిది

మాజీ ఎమ్మెల్సీ జగదీష్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చదువుకున్న 1977-80 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలు నెమరు వేసుకొనే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని అన్నారు. సుమారు 43 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

60 శాతం రాయితీతో బస్సు పాసులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాలో బస్సు పాసుల మంజూరు సీజన్ మొదలైందని పాఠశాలలు, కళాశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా విద్యార్థులకు బస్సు పాసులను అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ప్రజా రవాణా అధికారి టీవీఎస్ సుధాకర్ తెలిపారు. 12 ఏళ్ల లోపు విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు 12 నుంచి 18 సంవత్సరాలు వయస్సు గల విద్యార్థులకు 60 శాతం రాయితీతో కూడిన పాసులను అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల కోసం బస్సులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

విశాలాంధ్ర -గంట్యాడ: గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని గంట్యాడ శాఖ గ్రంథాలయ అధికారి రాంబద్ర రాజు అన్నారు. మండలంలోని కొండ తామరపల్లి గ్రామంలో కోడెల అప్పలస్వామి నాయుడు జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన గ్రంథాలయంలో పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ప్రస్తుత కాలంలో అందరూ సెల్ఫోన్ల మోజులో పడి పుస్తకాలు చదవడం లేదని ఇది మంచి పద్ధతి కాదని ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదవడం అనవచ్చు కావాలని తద్వారా జ్ఞానం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడెల ముత్యాల నాయుడు, కె శ్రీనివాసరావు, కొయ్యన రాంబాబు, కే బంగారు నాయుడు, బి జగన్నాథం, ఎం అప్పారావు, ఏ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకై పోలీసు సబ్ డివిజన్ పోలీస్ అధికారికి వినతి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం లో బాల బాలికల హక్కుల రక్షణకై మరింత దృష్టిని కేంద్రీకరించాలని స్థానిక న్యాయవాది మరియు బొబ్బిలి జోన్ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ అధ్యక్షుడు తుమరాడ గంగాధర్ మరియు బొబ్బిలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముగడ వెంకటరమణలు ఆదివారం డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి పి శ్రీధర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందచేశారు, అందులో బాగంగా మైనర్లకు వాహనాలు అందచేసి వారిని మరియు అవతలవారిని ప్రమాదాలకు గురి చేసే తల్లిదండ్రులపై చర్యలు, బాల్యవివాహల నివారణకై విస్తృత అవహాగణ చర్యలు, 2023 వ అకాడమిక్ సంవత్సరం ప్రారంభం అవుతున్న తరుణంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేసేదానిపై ముందస్తు చర్యలు, పాఠశాలలు, హాస్టల్స్ లో తగిన పరిశుభ్రత మరియు భద్రత చర్యలు, 14 సంవత్సరాలలోపు పిల్లలతో వెట్టి చాకిరీ, ప్రమాదకర పనులు చేపిస్తున్న యజమానులుపైన చర్యలు, అధికారిక అనుమతులు లేని అనాథ సంస్థలు లేదా సేవ పేరుతో అధిక మొత్తల్లో లెక్కల్లో చూపించని విరాళాలు, విలువైన వస్తువులు సేకరణ చేసే సంస్థలపై చర్యలు, పోక్సో చట్టం కఠినంగా అమలు చెసేదానిపై చర్యలు. ప్రైవేటు విద్యా సంస్థలు అధిక ర్యాంక్ ల కోసం విద్యార్థులపై పెట్టె ఒత్తిడిని తట్టుకోలేక విద్యార్థుల ఆత్మ హత్యల నివారణ కొరకై చర్యలు. మొదలగు బాలల హక్కుల రక్షణకై ముందస్తు చర్యలు మరియు వారి హక్కుల ఉల్లంఘన పరిస్థితుల్లో తమ విచక్షణధికారాలతో సమస్యలను సుమోటో గానైనా రిజిస్టర్ చేసి బాలల హక్కుల పరిరక్షణ వారి సంక్షేమం, సంరక్షణ వాటికై సరైన చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉందని గంగాధర్ డిఎస్పి ని కోరారు, డిఎస్పి సానుకూలంగా స్పందించారని తెలిపారు, ఎపి రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ గోండు సీతారం, విజయనగర జిల్లా ఫోరమ్ అధ్యక్షుడు అచ్చిరెడ్డి అదేశాల మేరకు డిఎస్పి ని కలిసి నట్లు గంగాధర్ అన్నారు, అలానే బాలల హక్కుల ఉల్లంఘన ఎక్కడ ఎలా జరిగిన 9494326277 ఫోన్ నెంబర్ కి వెంటనే కాల్ చేసిన సంభదిత పోలీస్ మరియు ప్రభుత్వ బాలల హక్కుల రక్షణ అధికారుల దృష్టిలోకి సమస్యను తీసుకువెళ్లే బాధ్యత మా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ చేస్తుందని గంగాధర్ అన్నారు, కార్యక్రమంలో సామజిక కార్యకర్త సర్వసిద్ధి త్రినాథ పాల్గొన్నారు,

అంబులెన్స్ మరమ్మతులకు ఫ్లీట్ రూమ్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పాలకొండ: అంబులెన్స్ ల మరమ్మత్తుల కై ఫ్లీట్ రూమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ అత్యవసర వైద్య సేవల్లో భాగంగా పాలకొండ డివిజన్ పరిధిలో 108/104/102 అంబులెన్స్ లు సుమారుగా 50వరకు ఉన్నాయి. వీటి నిర్వహణ భాద్యత ను అరబిందో సంస్థ వారు చూస్తున్నారు. అయితే ఇవి మరమ్మత్తులకు గురి అయినప్పుడు వీటిని పార్వతీపురం లేదా శ్రీకాకుళం జిల్లా హెడ్ క్వార్టర్ లకు వెళ్లి రిపేర్ చేయించుకోవాల్సి ఉంటుంది. అంత దూరం వెళ్లిన పుడు ఇక్కడ అత్యవసర సేవలకు ఇబ్బంది అవుతుంది. కనుక ఈ మరమ్మతులను మన పాలకొండ లోనే చేయించుకుంటే సమయం తో పాటు సేవలకు అంతరాయం కూడా తగ్గుతుంది కనుక వాహనాల రిపేర్ కొరకు పాలకొండ లో ఒక రూమ్ ను (మెకానిక షెడ్) ఇప్పించవలసినదిగా పాలకొండ సబ్ కలెక్టర్ని, స్థానిక తహశీల్దార్ ని కలసి రిప్రెజెంటేషన్ లెటర్ ఇవ్వడం జరిగింది.

సబ్కలెక్టర్ను కలిసిన దృశ్యం

అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలో రూమ్ ను ఇచ్చే విధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో పాలకొండ డివిజన్ అధికారి అయిన భాసురు విజయ కుమార్, జిల్లా మేనేజర్ మన్మథ నాయుడు, జిల్లా ఫ్లీట్ మేనేజర్ జగ్గ రాజు, భాస్కర్ రావు, పాల్గొన్నారు.

రాజకీయ కురువృద్ధుడు తాడ్డి సన్యాసినాయుడు కన్నుమూత

ప్రజల కోసం పనిచేసిన నాయకుడు ఎప్పటికీ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన తాడ్డి సన్యాసినాయుడు

విశాలాంధ్ర -మెంటాడ: విజయ నగరం జిల్లా, మెంటాడ మండలం, చల్లపేట గ్రామానికి చెందిన తాడ్డి సన్యాసినాయుడు తన తాతగారు శ్రీకాకుళం జిల్లా అప్పటి పాలకొండ మండలంలోని కందివలస గ్రామంలో 1934 లో జన్మించారు. దివంగత మాజీ ఎమ్మెల్యే తాడ్డి సన్యాసి నాయుడు డిగ్రీ వరకు చదువు కున్నారు. విజయనగరం గ్రంథాలయానికి వెళ్ళినప్పుడు పివిజి రాజుతో పరిచయం ఏర్పడింది. ఆయన ప్రోత్సలంతో 1955లో సన్యాసి నాయుడు సోషలిస్ట్ పార్టీలో చేరారు. పి వి జి రాజు భార్య కుసుమ గజపతి 1956 ఎన్నికల్లో గజపతినగరం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఆమె తరపున ప్రచారం చేశారు. ఆ తర్వాత కుసుమ గజపతి రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలకు అభ్యర్థుల కోసం సోషలిస్ట్ పార్టీ అన్వేషించింది. సుమారు 20 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో తాడ్డి సన్యాసినా యుడు, కోళ్ల అప్పలనాయుడు పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. అందులో పివిజి కి అతి సన్నిహితుడైన సన్యాసినాయుడు పేరును ఆఖరికి గజపతినగరం ఉప ఎన్నికల్లో ఖరారు చేశారు. అప్పటికి తాడి సన్యాసినాయుడు వయసు 23 ఏళ్లు. వయసు విషయంలో కొంత వివాదం జరిగింది. అయినప్పటికీ 1959 ఉప ఎన్నికల్లో గజపతినగరం నియోజకవర్గం నుంచి సన్యాసినాయుడు ఎన్నికయ్యారు. పివిజి రాజు నాయకత్వాన 1962లో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయుడు ఆ సంవత్సరం ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1967 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బరిలోకి దిగి ఇండిపెండెంట్ అభ్యర్థి పివిజి రాజు చేతిలో ఓటమిని చవి చూసారు. 1970లో గజపతినగరం సమితి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. మరో విడత కూడా ఆ పదవిలో సన్యాసినాయుడు కొనసాగారు. 1978లో విశాఖ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. తర్వాత స్థానిక సంస్థలలో అనేక పదవులు సన్యాసినాయుడు నిర్వహించారు. 1983లో గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తాడ్డి సన్యాసినాయుడు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి 186 ఓట్ల తేడాలో ఓటమి చవిచూశారు. స్వపక్ష స్వార్థ రాజకీయాలే సన్యాసినాయుడు ఓటమికి కారణమని ప్రజలు ఇప్పటికి కూడా చెప్పుంటారు. 1989, 1994 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా సన్యాసి నాయుడు ఓటమి చవిచూశారు. స్వర్గీయ తాడ్డి సన్యాసి నాయుడు అపెక్స్ చైర్మన్, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్, ఆలిండియా జూట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పనిచేయడమే కాకుండా అనేక నామినేటెడ్ పదవులు చేపట్టారు. ఆంద్ర ప్రాజెక్టు నిర్మాణానికి దివంగత సన్యాసినాయుడు ఎంతో కృషి చేశారు. 1960లో దామోదరం సంజీవయ్య ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, 1982లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి ప్రాజెక్టుకు టోకెన్ గ్రాంట్ కొద్ది మొత్తంలో నిధులు మంజూరు చేయడంలో సన్యాసినాయుడు తీవ్రంగా కృషి చేశారు. విజయనగరం సంస్థానాధీశుడు అప్పటి పార్లమెంట్ సభ్యుడు పివిజి రాజు, అప్పటి ఎమ్మెల్యే దివంగత తాడ్డి సన్యాసినాయుడు ఆంద్ర వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే సాగునీటి సమస్య తీరుతుందని గుర్తించారు. ప్రాజెక్ట్ సాధనకు ఎన్నో ధర్నాలు, పాదయాత్రలు చేస్తూ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆమోదం తెలపాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారు. 1960లో దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంద్ర ప్రాజెక్ట్ నిర్మాణానికి పివిజి రాజు, దివంగతి ఎమ్మెల్యే తాడ్డి సన్యాసినాయుడు శంకుస్థాపన చేయించారు. దివంగత సన్యాసినాయుడు రాష్ట్ర చరిత్రలో దేశ చరిత్రలో ఒక కీలకమైన పాత్ర పోషించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో ఆయన కృషి ఎనలేనిది. దివంగత సన్యాసినాయుడు హయాంలో అన్ని గ్రామాలకు విద్యుత్తు, రహదా రులు, సొసైటీల అభివృద్ధి ఇప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉన్నాయి. ఆయనకు ముగ్గురు కుమారులు. పెద్ద కుమారుడు వెంకట్రావు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, గజపతినగరం శాసన సభ్యుడిగా ఎన్నికై అనేక అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టారు. మరో కుమారుడు భాస్కరరావు కాంట్రాక్టర్ గా, మరో కుమారుడు శ్రీపతి ఉద్యోగరీత్యగా స్థిరపడ్డారు. ఆయన సోదరుడు తాడ్డి రామచంద్రరావు ప్రస్తుతం మెంటాడ పీఏసీఎస్ అధ్యక్షులుగా విధులు నిర్వహిస్తున్నారు.

కంటి శస్త్ర చికిత్సలకు 13 మంది ఎంపిక

విశాలాంధ్ర-జామి : మండ లంలోని వెంకటరాజుపాలెంలో ఆదివారం విజయనగరంకు చెందిన శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి యాజమాన్యం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిం చింది. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ చుక్క లక్ష్మి ప్రారంభించారు. రెడ్క్రాస్ ఎంసీ మెంబర్ బాలమురళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కంటి వైద్య శిబిరంలో 60 మందికి కంటి తనిఖీలను నిర్వహించారు. వీరిలో 13 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని నిర్ధారించారు. వీరికి ఉచితంగా శస్త్ర చికిత్సలను నిర్వహిస్తామని ఆస్పత్రి యాజమాన్యం తెలిపారు. కంటి తనిఖీలను ఆప్తమాలిక్ అసిస్టెంట్ బి.పవన్కళ్యాణ్ నిర్వహిం చగా క్యాంపు కోఆర్డినేటర్ ఏ .అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర -బెలగాం: మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వీరఘట్టం మండలం కడకెల్ల గ్రామానికి చెందిన దత్తి రామకృష్ణ వ్యవసాయ కూలి. శనివారం రాత్రి పాల కేంద్రం నుండి ఇంటికి నడుచుకుంటూ మెయిన్ రోడ్డు మీదుగా వెళ్తుండగా మార్గమధ్యలో తన ఇంటి ముందుకు వచ్చే సరికి గరుగుబిల్లి మండలం రాయివలస గ్రామానికి చెందిన రేజేటి కామేశ్వరరావు వీరఘట్టం వైపు నుండి పార్వతీపురం వైపు మోటార్ సైకిల్ పై వెళ్తూ ఢీ కొనడంతో రామకృష్ణ రోడ్డుపై తుళ్ళిపడ్డాడు. ఈ సంఘటనలో రామకృష్ణకు తీవ్ర గాయాల య్యాయి. గమనించిన స్థానికులు అతనిని 108 వాహనం ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర -గజపతినగరం: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు రాజమండ్రి నుండి సాలూరు వెళుతున్న లారీ సాలూరు నుంచి గజపతినగరం వైపు వస్తున్న ద్విచక్ర వాహనం ఆదివారం ఉదయం గజపతినగరం మండలంలోని మరుపల్లి గ్రామ పరిధిలో గల వాలం కంపెనీ వద్ద జాతీయ రహదారిపై ఢీకొన్నాయి ఈ ప్రమాదం సాలూరు మండలం శివరాంపురం గ్రామానికి చెందిన జే వెంకట్రావు అక్కడికక్కడే మృతి చెందాడు ప్రమాద విషయం తెలిసిన వెంటనే గజపతినగరం ఎస్సై సిహెచ్ గంగరాజు సంఘటన స్థలాన్ని పరిశీలించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు శవ పరీక్ష నిమిత్తం గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆర్యవైశ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కూర్మదాసు గోపాలరావు మృతి



విశాలాంధ్ర -సీతానగరం: సీతానగరంకు చెందిన పురప్రముఖులు, మండల ఆర్యవైశ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కూర్మదాసు గోపాల రావు(84) ఆదివారం ఉదయం మృతిచెందారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. ఆయన మండల, జిల్లా, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘంలో క్రియాశీలకంగా ఉండటంతో పాటు విశేష సేవలు అందించారు. మండల పరిధిలోని ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన మండలంలో వస్త్ర వ్యాపారంను మొదటి సారి ప్రారంభం చేసిన వ్యక్తని అందరికీ తెలుసు. ఆయనకు సత్యనారాయణ, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, పద్మావతి నలుగురు పిల్లలు. ఆయన మృతికి సీతానగరం ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ నాయకులు మమ్ముల విశ్వేశ్వరరావు, ఆరిశెట్టి సత్యనారాయణ, కూర్మదాసుశ్రీనివాసరావు, ఆరిశెట్టి గోవిందరావులు తదితరులతోపాటు సీతానగరం మండల పరిధిలోని పలువురు ప్రగాఢసంతాపంను వ్యక్తంచేశారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

45 మంది ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర -తెర్లాం: తెర్లాం మండలంలో వివిధ గ్రామాల్లో ఉపాధ్యా యులు గా పనిచేస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో తెర్లాం మండలం నుండి వేరే మండలాలకు వెళ్లిన 45 మంది ఉపాధ్యాయులను ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ ఎస్ రామకృష్ణ మరియు ఎంఈఓ జే.తిర్నాధరావు సమక్షంలో తెర్లాం మండల పరిషత్ భవనం వద్ద ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ ఉపాధ్యాయులు మండలానికి అందించిన సేవలను ప్రశంసిస్తూ ఎక్కడ పనిచేసిన మంచి ఉపాధ్యాయుడిగా గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. మెమో ప్రస్తుత విద్యావిధానాలు వివరిస్తూ వాటికి అనుగుణంగా ఉపాధ్యా యులు ముందుకు వెళ్లాల్సిం దిగా సూచించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జీ.ముని స్వామి, జీ.శంకరరావు, బీ.ఉమా మహేశ్వరరావు, పీ.రాంబాబు, సీహెచ్.రమణ, జీ.గణపతి నాయుడు, సీహెచ్. సత్యనారాయ, పీ.సత్యనారాయణ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలను నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర -సీతానగరం: పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ లచ్చయ్యపేట ఉపాధిహామీ పనులు వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం మండలకార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు మాట్లాడుతూసర్దుబాటు చార్జీల విధానం రద్దుకావాలని, ట్రూ ఆప్ సర్దుబాటు చార్జీలువసూళు నిలిపివేయాలని ,స్మార్ట్ మీటర్లు పెట్టరాదని డిమాండ్ చేశారు. డిస్కములకు చెల్లించాల్సిన రాయితీలను చెల్లించకుండా, ఆభారాలను సామాన్య ప్రజలపై మోపుతున్నారని, కార్పొరేట్లకు శక్తులకు ఉపశమనం కలిగిస్తూ సామాన్యులు నడ్డి విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పెంపుదలను ప్రతిఘటించండన్నారు. ఐక్య ఉద్యమాలు సాగిద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వేతనదారులు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరం

రిజిస్ట్రేషన్ ప్రక్రియ పర్యవేక్షిస్తున్న అధికారులు

విశాలాంధ్ర -విజయనగరం: భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను ప్రభుత్వం సులభతరం చేసింది.సామాన్య ప్రజానీకం గ్రామ సచివాలయాలలో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించింది. జిల్లాలో కూడా సచివాల యాలలో భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. జిల్లాలో 118 సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్ సేవల అందు బాటులో వున్నాయి. అలాగే రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా అనేది కలెక్టర్ నాగలక్ష్మి స్వయంగా పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేస్తున్నారు. సచివాలయాల ద్వారా ఇంటిముంగిటకే పాలనా వ్యవస్థను తీసుకువచ్చిన ప్రభుత్వం, తాజాగా రిజిస్ట్రేషన్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకురావడం ముదావహమని ప్రజలు భావిస్తున్నారు. దేశంలో ఇప్పటివరకు ఎక్కడా లేనివిధంగా, మన రాష్ట్రంలో అందుబాటులోకి వచ్చిన ఈ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సచివాలయాల్లో అన్ని రకాల దస్తావేజులు, దత్తత మొదలైన రిజిస్ట్రేషన్లను చేసుకునే అవకాశం వుంది. అలాగే ఇసిలు కూడా పొందవచ్చు.

కొప్పర వలసలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - వంగర : సోమవారం నాడు మధ్యాహ్నం 4 గంటలకు మండలంలో గల కొప్పర వలస సచివాలయ పరిధిలో గల బంగారు వలస, కొప్పర వలస గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వ హించ నున్నట్లు ఎంపీపీ సురేష్ ముఖర్జీ,ఎంపిడివో శ్రీనివాసరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలనుసారం సోమవారం ఈ గ్రామాల్లో ఈ కార్యక్రమం జరవను న్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు), ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ వంగర మండల ఎంపీపీ సురేష్ ముఖర్జీ, జెడ్పీటీసీ కరణం రాధమ్మ సుదర్శన రావు, మండల పరిధిలోని ముఖ్య నాయకులుతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు, స్టేట్ డైరెక్టర్స్, ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీ సర్పంచ్లు, వైస్ సర్పంచులు, వార్డ్ మెంబెర్స్, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు, సంబంధిత మండల పరిధిలోని అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్స్ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

బొడ్డవర రైల్వే స్టేషన్ వద్ద పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

- పట్టాలు తప్పిన ఆరు లోడ్ బోగీలు
- కిరండూల్ నుండి ఐరన్ ఓర్ తో విశాఖ వస్తుండగా ఘటన
- కొత్తగా వేసిన డబుల్ ట్రాకులో జరిగిన ఘటన

విశాలాంధ్ర - శృంగవరపు కోట : కిరండూల్ నుండి విశాఖ పట్నంకి ఐరన్ లోడుతో వస్తున్న గూడ్స్ రైలుకి చెందిన ఆరు బోగీలు ఎస్.కోట మండలం, బొడ్డవర రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం సాయంత్రం పట్టాలు తప్పాయి. ఈ సందర్భంగా రైల్వే సిబ్బంది అందించిన సమాచారం ప్రకారం.. కిరాండూల్ నుండి ఇనువ ఖనిజం లోడుతో వస్తున్న డౌన్ గూడ్స్ పాయింట్ నెంబర్ 23ఎ వద్ద కిలోమీటర్ 23 నుండి 29 మధ్య 6 బోగీలు పట్టాలు తప్పాయని వెల్లడించారు. ఇందులో వరుసగా 4 బోగీలు, రెండు బోగీలు ఉన్న అనంతరం మరో 2 బోగీలు పట్టాలు తప్పాయని, మొత్తంగా ఆరుబోగీలు పట్టాలు తప్పినట్లు చెబుతున్నారు. అయితే పట్టాలు తప్పిన గూడ్స్ కొత్తగా వేసిన రెండో లైనుపై జరిగిందని, ఆ లైను ఇంకా కన్స్ట్రక్షన్ వారి ఆధీనంలో ఉందని తెలుస్తోంది. కాగా సోమవారం తెల్లవారు జాము కల్లా పట్టాలు తప్పిన గూడ్సు బోగీలను పక్కకు తీసి ట్రాక్ పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తామని రైల్వే అధికారులు చెబుతున్నారు.

మాజీ శాసనసభ్యులు తాడ్డి మృతి

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం మాజీ శాసన సభ్యులు తాడ్డి సన్యాసి నాయుడు 95 ఆదివారం మధ్యాహ్నం విశాఖలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. సన్యాసినాయుడు ఒకసారి సోషలిస్ట్ పార్టీ శాసనసభ్యులుగా కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులుగా అంతకుముందు గజపతినగరం సమితి అధ్య క్షులుగా మార్కెట్ కమిటీ చైర్మన్గా రాష్ట్ర అగ్రికల్చర్ చైర్మన్గా కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్‌గా పని చేశారు భార్య కుమారులు కుమార్తెలు కలరు సన్యాసినాయుడు మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేశారు.

కళింగ వైశ్య సంఘం సేవా కార్యక్రమాలు అభినందనీయం

ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్/బెలగాం : శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం ప్రాంగణంలో గల కళ్యాణ మండపంలో పార్వతీపురం పట్టణ కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొన్నారు. వైకాపా సీనియర్ నాయకులు కళింగ వైశ్య స్టేట్ డైరెక్టర్ మెహర్ ప్రసాద్ తనకు రాష్ట్ర ప్రభుత్వం నెలనెలా ఇస్తున్న గౌరవ జీతంతో పాటు తన సొంత డబ్బులను కొంత మొత్తంలో వెచ్చించి బెలగాం రైతు బజారుకు ఎదురుగా ఉన్న నిరాశ్రయులు వసతి గృహంలో ఉన్న 32మంది నిర్భాగ్యులకు కుషాన్ మడత మంచాలు, 64 దుప్పట్లు, 32 దిండ్లు, బెడ్ షీట్లు, గలేబీలను కళింగ వైశ్య సంఘం సభ్యులందరూ కలసి వారి సామాజిక వర్గానికి చెందిన నిరుపేద కుటుంబానికి 1,06,000 వేల రూపాయలు ఆర్థిక సహాయంను ఎమ్మెల్యే జోగారావు చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా స్టేట్ డైరెక్టర్ మెహర్ ప్రసాద్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే జోగారావును ఆదర్శంగా తీసుకొని ఈ సేవా కార్యక్రమాలను మరిన్ని నిర్వ హించడం జరుగుతుందని, గతంలో తాను చెప్పినట్లు తనకు ప్రభుత్వం అందిస్తున్న జీతంతో పాటు తన సొంత డబ్బులను సహితం వెచ్చించి తనకు తోచిన సహాయంను నిరుపేదలకు అందించడం జరుగుతుందని ఇంతటి గొప్ప కార్యక్రమానికి నాంది పలికింది మాత్రం తమ ఎమ్మెల్యే గారేనని, ఆయన సహాయంతో తాను రెండవ సారి కూడా స్టేట్ డైరెక్టర్ గా కొనసాగుతున్నానన్నారు. మనందరికీ ఎంతో అండగా నిలుస్తూ భరోసానిస్తున్న మన ఎమ్మెల్యేకు మనందరం చేదోడు వాదోడుగా నిలవాలని భవిష్యత్తులో ఆయన సేవలను మనమంతా మరింత సద్వినియోగం చేసుకొని మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిధిగా పాల్గొన్న

మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జయబాబు మాట్లాడుతూ నిజంగా ఈ రోజు సేవా కార్యక్రమాలు తలపెట్టిన స్టేట్ డైరెక్టర్ ను, కళింగ వైశ్య సంఘం సభ్యులందరినీ తాను అభినందించకుండా ఉండలేక పోతున్నానని ఎందుకంటే ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించాలంటే అందరూ కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవా దృక్పథం కలిగి ఉంటేనే ఇవి సాధ్యమవుతాయన్నారు. అదేవిధంగా మనందరినీ ప్రోత్సహిస్తూ మన వెన్నంటే నిలుస్తున్న మన ఎమ్మెల్యే జోగారావుని స్ఫూర్తిగా తీసుకోవడం నిజంగా గొప్ప విషయం అన్నారు. అదేవిధంగా ఇన్ని గొప్ప కార్యక్రమాలు చేస్తున్న కళింగ వైశ్య సంఘం తరపున మంచి నాయకులుగా తయారవడం కూడా ముఖ్యమని ఎందుకంటే భవిష్యత్తులో ఈ ప్రాంతం నుంచి మన ఎమ్మెల్యే మంత్రిగా సేవలందించే అవకాశం ఉన్నందున ఆయన మీకు మరిన్ని అవకాశాలు కల్పించే అవకాశాలు కూడా లేకపోలేదని అందుకు మీరు తప్పక నాయకత్వ లక్షణాలు పునికి పుచ్చుకుని మన ప్రాంత అభివృద్ధికి మీ తోడ్పాటును మరింత అందించేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ ఈనాటి ఈ గొప్ప సేవా కార్యక్రమంలో తనను భాగస్వామిని చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. నిజంగా ఈరోజు మన వైసిపి స్టేట్ డైరెక్టర్ మెహర్ ప్రసాద్ చెప్పినట్లు ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆశయ సాధనకు అనుగుణంగా అతనికి వచ్చిన జీతంలో నుంచి ఒక్క రూపాయి కూడా తన సొంత అవసరాలకు ఖర్చు పెట్టకుండా ఆ డబ్బులతో పాటు ఆయన సొంత డబ్బులను కలుపుకొని పట్టణంలో గల నిరుపేదలు, నిర్భాగ్యులకు ఖర్చు చేయడం ఎంతో గొప్ప విషయమని, ఇదేవిధంగా గతంలో తాను సూచించినట్లుగా కళింగ వైశ్య సంఘం సభ్యులందరూ కూడా తలో కొంత మొత్తంగా విరాళం ఎత్తుకొని తమ కులంలోనే ఆర్థికంగా వెనుకబడి చితికిపోయిన కుటుంబాన్ని గుర్తించి వారికి ఆర్థికంగా నేడు అండగా నిలవడం కూడా మరో గొప్ప విషయం అని కొనియాడారు. ఎంతో గొప్ప సేవాగుణం, తాతృత హృదయంతో ముందుకు సాగుతున్న కళింగ వైశ్య సంఘం అంతా కూడా ఒక కుటుంబంలా ఐక్యంగా ముందుకు సాగాలని, నేడు పార్వతీపురం పట్టణంలో మీరంతా సుమారుగా 1500 కుటుంబాలు వరకు ఉన్నాయని కావున వీరంతా కూడా ఐక్యమత్యంగా ఉన్నట్లయితే భవిష్యత్తులో మీ కులానికి మరెన్నో ప్రయోజనాలు చేకూరడంతో పాటు రాజకీయంగానూ మీకు మరింత గుర్తింపు లభిస్తుందని తద్వారా మీరంతా ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో సహాయపడగలరని తెలిపారు. మీరంతా ఐకమత్యంగా ఉంటే ఏ పార్టీ అయినా సరే మిమ్మల్ని తప్పక గుర్తించి మీ అభివృద్ధికి మరింత పాటు పడే అవకాశాలున్నాయన్నారు. ఈ సామాజిక వర్గాన్ని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిసి-డి లో చేర్చడమే కాకుండా ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా ఒబిసి కోటాలో మీకు రిజర్వేషన్లు కల్పించేందుకు తగిన విధంగా కృషి చేయడం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య సంఘం గౌరవాధ్యక్షులు సంకా ఈశ్వరరావు, అధ్యక్షులు గుడ్ల ప్రసాద్, ఉపాధ్యక్షులు పట్నాన కిరణ్, ఆలయ చైర్మన్ యు. బుజ్జి, సంఘం పెద్దలు, సభ్యులు, వైసిపి ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీదారగంగమ్మతల్లి ఆలయంలో నవగ్రహ శాంతి హెూమం పూజలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : అమావాస్య సందర్భంగా శ్రీదారగంగమ్మతల్లి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయంలోని రావిచెట్టు సన్నిధిలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఎదుట నరఘోష దిష్టి దోషనివారణ నిమిత్తము నవగ్రహ శాంతి హెూమం పూజలు ఆలయ అర్చకులు అగ్నిహెూత్రం రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో పుణ్యగిరి ట్రస్టు బోర్డు చైర్మన్ పాలమరశెట్టి రామకృష్ణ, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఉప అర్చకులు గార్లపాటి మూర్తి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

ప్రతిభ మీదయితే ప్రోత్సాహం మాది

నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి వెంకట్‌ఉజ్వల్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : యువతలో ప్రతిభను ప్రోత్సహించేందుకు కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర పార్వతీపురం మన్యం, ఎస్. వి డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యములో పార్వతీపురం అడ్డపుశీల ఎస్. వి. డిగ్రీ కళాశాలలో ఈ నెల 22న భారత దేశం 2047 అనే థీమ్ తో సృజనాత్మక రచన, కవిత్వం, చిత్రలేఖనం, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాసం, సాంస్కృతిక /జానపద కళలు వంటి అంశాలపై యువ ఉత్సవ్ నిర్వహించనున్నామని నెహ్రూ యువ కేంద్ర పార్వతీపురం మాన్యం జిల్లా యువ అధికారి కె. వెంకట్ ఉజ్వల్ ఒక ప్రకటన తెలిపారు. ఆయా విభాగాలలలో గెలుపొందిన విజేతలకు బహుమతి, నగదు, ధ్రువ పత్రాలు అందజేయడమే కాకుండా ప్రతిభావంతులకు జాతీయ స్థాయి వరకు యువ ఉత్సవ్ లో వెళ్లే అవకాశం ఉందని అన్నారు. యువ ఉత్సవ్ పోటీలలో పాల్గొనదలచిన యువతీయువకులు 15 నుండి 29 వయస్సు లోపు ఉన్న యువ ఔత్సాహికులు వారి వివరాలు రిజిస్ట్రేషన్ చేయించుకుని పోటీలలో పాల్గొనాలని తెలిపారు. వివరాలకు పార్వతీపురం మన్యం నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో లేక 7386325310 ఫోన్ కు సంప్రదించాలని తెలిపారు.

అరాచకాలను ఆపలేని హోంమినిస్టర్ రాజీనామా చేయాలి

విశాలాంధ్ర - గంట్యాడ : రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ఆపాలని హెూమ్ మినిస్టర్ రాజీనామా చేయాలని మాజీ శాసనసభ్యులు గజపతినగరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కేఏ నాయుడు అన్నారు. మండలంలోని స్థానిక కొటారబెల్లి కోడలు రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలం రాజోలు వద్ద శుక్రవారం ఉదయం ఉప్పాడ అమర్నాథ్ ను అత్యంత చంపేశారని. అభం శుభం తెలియని పిల్లవాడు చిరుప్రాయం లోనే తండ్రిని కోల్పోయిన మొక్కవోని ధైర్యంతో కుటుంబానికి కొండంత అండగా నిలుస్తూ నాన్న లేని లోటును తీరుస్తున్నాడని అన్నారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక బీసీ వర్గీయులపై విపరీతంగా దాడులు జరుగుతున్నాయని ఉదంతం ఓ నిదర్శనమని వైకాపా పాలనలో శాంతిభద్రతలు అదుపుతప్పయని ఈ ప్రభుత్వం నేరగాలను ప్రోత్సహిస్తుందని అందుకే నానాటికి అమాయకులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కోడలి లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ రంది చిన్న రామనాయుడు, అల్లు విజయకుమార్, బూడి గాంధీ, రంగలి కృష్ణ. పి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి వెండి వస్తువుల వితరణ



విశాలాంధ్ర - చీపురుపల్లి : విజయనగరం జిల్లా, చీపురుపల్లి మండలం మరియు గ్రామం నందు వేంచేసియున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానమునకు శ్రీ సుబుద్ది ఉమ మహేశ్వరరావు, సీతారాణి దంపతులు చీపురుపల్లి వారు సుమారు 270 గ్రాములు, 22000.00 లు విలువ కలిగిన వెండి బిందెను శ్రీ ఇప్పిలి సూర్యప్రకాష్ (చైర్మన్), సూరు వెంకట కుమార స్వామి (వైస్ చైర్మన్) వంకల కృష్ణ గారు చేతుల మీదుగా ఆలయ అర్చకుని వారికి ఇచ్చుట జరిగినది.

24 వరకు ఒంటిపూట బడులు పొడిగింపు

: జిల్లా విద్యాశాఖాధికారి

విశాలాంధ్ర - పార్వతీపురం : ఈనెల 24వరకు ఒంటి పూట బడులు పొడిగించి నట్లు పాఠశాల విద్య కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ ప్రేమ్ కుమార్ తెలిపారు. రాష్ట్రమంతా వేసవితాపం దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడకూడదని మరోవారం రోజుల పాటు ఒంటిపూట బడులు కొనసాగించాలని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ శ్రీ ఎస్.సురేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24వ తేదీ వరకు అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల యాజమాన్యాలు యథాతథంగా పాఠశాల బోధనా సమయంను ఉదయం 7:30 నుండి 11:30 వరకు నిర్వహించాలని కోరారురాగి జావనుఉదయం 8:30 నుండి 9:00 వరకు,మధ్యాహ్న భోజనం మధ్యాహ్నం 11:30 నుండి 12:00 వరకు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారని చెప్పారు.

సోంపురంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి దంపతులు

విశాలాంధ్ర - వేపాడ : తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలను,సంక్షేమ కార్యక్రమాలను సోంపురం గ్రామ ప్రజలకు అందించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రాంప్రసాద్లు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మండలంలోని సోంపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రాంప్రసాద్ దంపతులు హాజరయ్యారు. ముందుగా సోంపురం తెదేపా సీనియర్ నాయకులు కీర్తిశేషులు స్వర్గీయ జాగరపు పెదరాము నాయుడు ఆత్మకు శాంతి చేకూరాలని మాజీ ఎమ్మెల్యే దంపతులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.అనంతరం గ్రామ పెద్ద గొర్రెపోటు పైడితల్లి మాస్టర్ కన్నీటి పర్యంతమై మాట్లాడుతూ నిత్యం మా కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ మా వెన్నంటి ఉండే మా దిశ నిర్దేశమైన పెద రాము నాయుడు మరణంతో మా పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని మీరే మాకు అండగా ఉండి ఆయన లేని లోటును తీర్చాలని మాజీ ఎమ్మెల్యే దంపతులను కోరారు. సీనియర్ నాయకులు గొర్రెపోటు రాము మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం హయాంలో గ్రామ ప్రజలకు అందించిన

పలు కార్యక్రమాలను సభాముఖంగా తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే దంపతులు ఇరువురు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆయన నిరంకుశ పాలనతో మరో 50 ఏళ్ల వెనక్కి తీసుకువెళ్లారని,రాష్ట్ర అభివృద్ధిని మరిచి రాష్ట్రంతో, రాష్ట్ర ప్రజలతో వ్యాపారం చేసుకుంటు న్నారని ఎద్దేవ చేశారు. అలాగే మహానాడులో చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించి, మేనిఫెస్టో మహిళలకు రైతులకు ఎంతో మేలు కలిగే విధంగా ఉందని తెలియజేశారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించి ముఖ్య మంత్రిగా చేసుకుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుం దన్నారు. అలాగే సోంపురం గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి బాటలో నడిపిస్తామని దంపతులిద్దరూ గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్య క్షురాలు దాసరి లక్ష్మి, జాగరపు, దేముడు, రాము, నెక్కల సత్యనారాయణ (న్యాయవాది), గొర్రిపోటు ప్రసాద్, మరియు మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బదిలీ పోలీస్ సిబ్బందికీ వీడ్కోలు

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక పోలీస్ స్టేషన్లో సేవలు అందించి సాలూరు, బలిజి పేట, పార్వతీపురం, కురుపాం పాలకొండ తదితర పోలీస్ స్టేషన్లకు బదిలీపైవెళ్లిన పోలీస్ సిబ్బంది ఎల్ ఆర్ నాయుడు, మోహనరావు, సాంబ, తిరుపతి రావు, లావణ్య, కృష్ణమోహన్, శంకరరావు, వాసుదేవ రావు, రాములు, మహమ్మద్ పాథిమలకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ ఐ నీలకంఠం వారి సేవలను కొనియాడుతూ వారిని సత్కరించారు. వారితో ఉండే అనుబంధం గూర్చి పలువురు సిబ్బంది మాట్లాడారు. కొత్తగా వచ్చిన సిబ్బందికి స్వాగతం పలికారు. జిల్లా ఎస్పీ, డిఎస్పి, సర్కిల్ ఇన్స్పెక్టర్ అదేశాలు, సూచనలు సలహాలను పాటించి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షణకు సిబ్బంది కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐలు లంక శ్రీనివాసరావు, కుమారస్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో నారాయణ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆదివారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలి తాలలో విశాఖపట్నం నారాయణ వస్త్రగృహంలో చదువుతున్న విజయనగరం పట్టణానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటినట్లు ఉత్తరాంధ్ర డీన్ అండ్ డి జి ఎం డి హనుమంతరావు, జిల్లా ఎజిఎం ఆర్ విశ్వేశ్వరరావు తెలిపారు. వీటిలో ఓపెన్ క్యాటగిరి కి సంబంధించిన 244 ఎల్ అనన్య, 521 మౌనిష నాయుడు, 12 61 పొట్నూరు సాత్విక, 14 12 చొక్కాపు వెంకట యశ్వంత్, 17 83 కొల్లి ప్రభాత్, 17 86 జనరల్ ఏ సూర్య ప్రణవ్, 19 94 పి భువన సాయి, 21 07 చిత్తల ప్రవల్లిక, 37 0 1 జనరల్ పప్పు వెంకట సాయి సుందర రాఘవేంద్ర వీరితో పాటు పట్టణంలో చదువు తున్న ఎంతో మంది విద్యార్థులు వస్తున్న వారు తెలిపారు నిరంతరం పోటీ పరీక్షల్లో ఉత్తమ విద్యార్థులను తయారు చేస్తున్న ఘనత నారాయణఖే దక్కిందన్నారు.

తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలలో చేర్చే సంస్కృతిని విడనాడాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రత్యక్ష దైవాలైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలలో చేర్చే సంస్కృతిని విడనాడాలని యేసు ప్రేమాలయ పాస్టర్ అలజంగి రవికుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం ఏసు ప్రేమాలయంలో ఫాదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లను, తల్లిదండ్రులను సత్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ రవికుమార్ మాట్లాడుతూ అనురాగాన్ని పంచి, ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి, పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో అక్కున చేర్చుకుని ప్రతి ఒక్కరు వారి బాగోగులను చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అబ్రహం, గంట మహేష్, విక్టర్ బాబు, కోరాడ నాగేశ్వరరావు, చౌదరి, జాన్. యూత్ ఫర్ జీసస్ నిషాంత్, డెవిడ్, వివెక్, మోడి, సిస్టర్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - తెర్లాం : తెర్లాం మండలంలో వివిధ గ్రామాల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో తెర్లాం మండలం నుండి వేరే మండలాలకు వెళ్లిన 45 మంది ఉపాధ్యాయులను ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్‌పీడీఓ ఎస్ రామకృష్ణ మరియు ఎమ్ ఈ ఓ జే.తిర్నాధ రావు సమక్షంలో తెర్లాం మండల పరిషత్ భవనం వద్ద ఘనంగా సన్మా నించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్‌పీడీఓ ఉపాధ్యాయులు మండలానికి అందించిన సేవలను ప్రశంసిస్తూ ఎక్కడ పనిచేసిన మంచి ఉపాధ్యాయుడిగా గుర్తింపు తెచ్చుకోవాలని సూ చించారు. మెమో గారు ప్రస్తుత విద్యావిధానాలు వివరిస్తూ వాటికి అనుగుణంగా ఉపాధ్యా యులు ముందుకు వెళ్లాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జీ.మును స్వామి, జీ.శంకరరావు, బీ.ఉమామహేశ్వరరావు, పీ.రాంబాబు, సీహెచ్.రమణ, జీ.గణపతి నాయుడు, సీహెచ్.సత్యనారాయ, పీ.సత్యనారాయణ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర పిఆర్‌టియు నేతలకు వినతి పత్రాన్ని అందజేసిన మన్యం జిల్లా నేతలు

విశాలాంధ్ర - సీతానగరం : జిల్లాలో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ పార్వతీపురం మన్యం జిల్లా పిఆర్‌టియు అధ్యక్ష,కార్యదర్శులు వాలేటి తవిటినాయుడు, కాగాన విజయ్ లు రాష్ట్ర పిఆర్‌టియు అధ్యక్షునుకి వినతి పత్రాన్ని అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ, పి ఆర్‌టియు రాష్ట్ర నేత గాదె శ్రీనివాసులు నాయుడు సమక్షంలో వినతి పత్రాన్ని అందజేశారు. వేసవి దృష్ట్యా పాఠశాలలకు సెలవులు ఇవ్వాలని, తరల్, సాల్ట్ శిక్షణ కార్యక్రమాల డబ్బులు చెల్లించాలని, యాప్‌ల భారం తగ్గించాలని, ఐటీడీఏలలో ఉపాధ్యాయ సమస్యలు, పలు అంశాలను వివరించి వీటిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం చేయాలని కోరారు.

జూలై 1వ తేదీ నుండి జగనన్న సురక్ష క్యాంపుల షెడ్యూల్ ఇలా

ఎంపీడీఓ శేషబాబు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : జూలై 1వ తేదీ నుంచి జూలై 27 వరకు మండలంలోని గ్రామ సచివాలయాల వారీగా జగనన్న సురక్ష క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్టు ఎంపీడీఓ శేషబాబు వెల్లడించారు. ఎంపీడీఓ స్థానిక విలేకరులతో ఆదివారం మాట్లాడుతూ క్యాంపుల నిర్వహణలో ఒక టీమ్ తహశీల్దార్, మరొక టీమ్ ఎంపీడీఓ ఆధ్వర్యంలో జూలై 1వ తేదీ నుండి నిర్వహించి ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఉండి వారికి సంక్షేమ పథకాలు అందక పోయిన వారుంటే గుర్తించటం జరుగుతుందన్నారు. ఒకవేళ దరఖాస్తు చేసుకున్న వారు పథకానికి అర్హులు కాకపోతే అటువంటి వివరాలు కూడా స్పష్టం చేయటం జరుగుతుందన్నారు. అలాగే కుల, ఆదాయ, వివాహ, భూముల ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్లు, డాక్యుమెంట్లు వంటివి కావాలని దరఖాస్తు చేసుకున్న వారిని ఈ క్యాంపులకు తీసుకుని వచ్చి అందిస్తామని వెల్లడించారు. జూలై 1 తేదీన కొట్టాం, గోపాలపల్లి, 4వ తేదీన వెంకటరమనపేట, వీరనారాయణం, 6వ తేదీన కొత్తూరు, తిమిడి, 11వ తేదీన సంతగయిరమ్మపేట, పోతనాపల్లి, 13న ఎస్.కోటతలారి, ఆలుగుబిల్లి, 15న ముషిడిపల్లి, పెదఖండేపల్లి, 18న మామిడిపల్లి, ధర్మవరం, 20న మూల బొడ్డవర, దారపర్తి, 22న కిల్తంపాలెం (భర్తాపురం ఎస్టీ కాలనీ), ఎస్.కోట-5, 25న ఎస్.కోట-3, ఎస్.కోట-1, 27వ తేదీన ఎస్.కోట-2, ఎస్.కోట-4 సచివాలయాల వద్ద జగనన్న సురక్ష క్యాంపులు ఏర్పాటు చేసినట్టు ఎంపీడీఓ శేషబాబు వివరించారు.

ఎస్.కోట ఎంఈఓ-2గా పాదం గణపతి లక్ష్మి నియామకం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : విజయనగరం జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన ఎంఈఓ-2 కౌన్సిలింగ్ లో ఎస్.కోట ఎంఈఓ-2గా పాదం గణపతి లక్ష్మి నియమితులయ్యారు. ఉపాద్యాయురాలు గణపతి లక్ష్మి ఎస్.కోట పట్టణానికి చెందిన వారు. ఉపాద్యాయ సంఘాల నేతలు ఎంఈఓ-2గా నియమితులైన గణపతి లక్ష్మికి స్వాగతం పలికారు.

ఘనంగా కోటమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : జిల్లా ప్రజల ఇలవేల్పు, కొట్టాం గ్రామదేవత కోటమ్మ వారికి ఆదివారం ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వ హించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎస్.జగన్నాథం ఆధ్వర్యంలో ఉదయం నుంచి కుంకుమ పూజలతో పాటూ అర్చనలు జరిగాయి. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు పసుపు, కుంకుమలతో పాటూ చీరలు, రవికెలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బంధుమిత్రులతో తరలివచ్చిన భక్తులు ఆలయ ఆవరణలో గల షెడ్లలో వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు చేసారు.